నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

గురువారం 16 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 16, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES




జూలపల్లి : అబ్బాపూర్‌లో ధర్మపురి ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బతుకమ్మ, బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

# అభివృద్ధే గెలిపిస్తుంది

నమస్తే ఇంటర్వ్యూ INTERVIEW



మాట్లాడుతున్న పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

.. 11లో

- తొమ్మిదిన్నరేండ్లుగా ప్రజల మధ్యనే ఉన్న
- నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలిపిన
- పనిచేసే వాళ్లకు ప్రత్యర్థులుండరు
- ఎక్కడికి వెళ్లినా స్పందన బాగున్నది
- సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్‌తోనే విజయం ఖాయమైంది
- మాటలు చెప్పేదెవరో.. అభివృద్ధి చేసిందెవరో.. ప్రతి ఒక్కరూ ఆలోచించాలి
- మరోసారి గులాబీ జెండా ఎగురవేసి కేసీఆర్‌కు గిఫ్ట్‌గా ఇద్దాం
- 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూలో పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

'ప్రజల ఆశీర్వాదంతో నేను రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన. ఎల్లప్పుడూ ప్రజల మధ్యే ఉన్న. పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నిర్విరామంగా పనిచేసిన. యాభై ఏండ్లలో జరిగిన ప్రగతిని, సీఎం కేసీఆర్ సహకారంతో తొమ్మిదిన్నరేండ్లలోనే చేసి చూపిన. అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిపిన. ప్రజలు వివేకవంతులు. తెలంగాణ రాక ముందు నియోజకవర్గం ఎట్లా ఉండేదో..? ఇప్పుడెలా ఉన్నదో..? గమనిస్తున్నరు. మాటలు చెప్పేదెవరో..? అభివృద్ధి చేసేదెవరో..? ఆలోచిస్తున్నరు' అని పెద్దపల్లి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఆయన 'నమస్తే తెలంగాణ'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. పనిచేసేవాళ్లకు ప్రత్యర్థులుండని, అభివృద్ధే తనను గెలిపిస్తుందని, ప్రజలు తనను మరోసారి దీవిస్తారన్న నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 7న పెద్దపల్లిలో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు అశేషంగా వచ్చిన జనాన్ని చూస్తేనే బీఆర్ఎస్ గెలుపు ఖాయమైందని స్పష్టం చేశారు. సమైక్య రాష్ట్రంలో అనుభవించిన కష్టాలను ఏకరువు పెడుతూనే.. స్వరాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని కండ్ల ముందుంచారు.

- పెద్దపల్లి, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ)

# స్కీంలు కావాలా..?
## కాంగ్రెస్ స్కాంలు కావాలా..?

- ప్రజలు నిర్ణయించుకోవాలి
- ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- కమ్మర్‌ఖాన్‌పేట, లంబాడీతండా (బీ), కొత్తూరు గ్రామాల్లో ప్రచారం
- కారుకు ఓటేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి

.. 9లో



పెద్దపల్లి: నల్ల మనోహర్‌రెడ్డికి గులాబీ కండువా కప్పుతున్న మంత్రి కేటీఆర్

# సొంత గూటికి 'నల్ల'

- మంత్రి కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న మలనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, నవంబర్15: నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నల్ల మనోహర్‌రెడ్డి తిరిగి సొంత గూటికి చేరారు. పెద్దపల్లి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ టికెట్ ఆశించిన ఆయన దక్కకపోవడంతో పార్టీకి రాజీనామా చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. మంత్రి కేటీఆర్ సూచన మేరకు నామినేషన్ ఉపసంహరించుకొని బుధవారం సిరిసిల్లలో బీఆర్ఎస్‌లో చేరగా, కేటీఆర్ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు.



మంథని: పుట్ట మధూకర్ సమక్షంలో పార్టీలో చేరిన కమాన్‌పూర్‌కు చెందిన కాంగ్రెస్, రజక సంఘం నాయకుడు జంగపెల్లి ఎల్లయ్య, కార్యకర్తలు

# బీఆర్ఎస్ గాలి.. కాంగ్రెస్ ఖాళీ

- మంథని గులాబీ పార్టీలో చేరికల జోష్
- తాజాగా కాంగ్రెస్, రజకసంఘం నేతల రాక
- పుట్ట మధూకర్‌కు పెరుగుతున్న మద్దతు
- గెలుపు దిశగా దూసుకెళ్తున్న 'కారు'

.. 9లో

# కాంగ్రెస్‌వి అబద్ధపు హామీలు..ఆపద మొక్కులు

- ఆపార్టీ కుట్రలను తిప్పికొట్టాలి
- బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి
- ప్రజలు ఆలోచించి ఓటేయండి
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- అడ్డగుంటపల్లిలో ప్రజాఆశీర్వాదయాత్ర
- గులాబీ పార్టీలో పలువురి చేరిక

.. 12లో



గోదావరిఖని: ప్రజాఆశీర్వాద యాత్రలో వృద్ధురాలిని ఆప్యాయంగా పలుకరిస్తున్న రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

# మూడు నియోజకవర్గాలు..61 మంది

- ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు
- పెద్దపల్లిలో 17, రామగుండంలో 23, మంథనిలో 21మంది

.. 11లో